కోలాహలంగా భోగి పండగ

కొత్తపేట: తెలుగువారి పెద్ద పండగ సంక్రాంతి. పండగ మూడు రోజుల్లో మొదటిది భోగిని శనివారం ప్రజలందరూ కోలాహలంగా జరుపుకొన్నారు. ముందుగానే సేకరించిన కలప, ఆవు పేడతో తయారు చేసిన పిడకల దండలు భోగి మంటలు వెలిగించారు. మండలంలో గ్రామ గ్రామాన భోగి మంటలు వెలిగించారు. అలాగే బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. చిన్నారులను భోగి పండ్లతో దీవించారు. రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లో గ్రామగ్రామాన భోగి పండగను ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి.

వైభవంగా గోదాదేవి కల్యాణం

స్థానిక హరిహర దేవాలయ ప్రాంగణంలో వేంకటేశ్వరస్వామి వారి ఆలయ మండపంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం ఆఖరి రోజు, భోగి పండగ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి పాండురంగాచార్యులు శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం జరిపారు. అనంతరం గోదాదేవి కల్యాణం వైభవంగా జరిపించారు. పలువురు భక్తులు స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని తిలకించారు.

కాపు కల్యాణమండపంలో ...

స్థానిక కాపు కల్యాణమండపంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు, ముగ్గులు, వంటల పోటీలు నిర్వహించారు. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయా పోటీల్లో విజేతలకు సత్యానందరావు, ప్రముఖ అంతర్జాతీయ శిల్పి డి.రాజ్‌కుమార్ వుడయార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

మామిడికుదురు: మండలంలో భోగి పండగ ఘనంగా నిర్వహించారు. నగరంలో పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కుటుంబ సమేతంగా సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. భోగిమంట వద్ద సందడి చేశారు. మొగలికుదురులో స్థానికుల సంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి మంట చుట్టూ నృత్యాలు చేస్తూ పాటలు పాడారు.

అప్పనపల్లి శ్రీబాలబాలాజీ స్వామి సన్నిధిలో శనివారం ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ ఈఓ ఎంకేటీనాగ వరప్రసాద్, ట్రస్టు బోర్డు చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సభ్యులు, ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కొమరాడ పాళ్ళమ్మ అమ్మవారి వీధిలో ఉపాధ్యాయుడు కాపవరపు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో 101 అడుగుల భోగి పిడకల దండను ప్రదర్శించి భోగిమంటలో వేశారు. పెదపట్నంలంకలో ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందించారు.

అయినవిల్లి: సంక్రాంతి సందర్భంగా అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి వారి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. స్వామికి ఆలయ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు జరిపారు.



రావులపాలెంలో సీఆర్‌సీ సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి తదితరులు



నగరంలో భోగిమంట వద్ద సందడి చేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు కుటుంబ సభ్యులు



గుమ్మిలేరులో పొడవైన భోగి దండను ఊరేగిస్తున్న భక్తులు

పండగల్లో సంక్రాంతికి ప్రత్యేక స్థానం

ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి

రావులపాలెం: మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే పండగల్లో సంక్రాంతికి ప్రత్యేక స్థానం ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పోతంశెట్టి రామిరెడ్డి పార్కు వద్ద సీఆర్‌సీ ఆధ్వర్యంలో శనివారం నుంచి 18వ తేదీ వరకూ నిర్వహించనున్న సంక్రాంతి–వేమన జయంతి ఉత్సవాలను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించారు. పార్కులో ఏర్పాటు చేసిన భోగి మంటను కొబ్బరికాయ కొట్టి వెలిగించారు. అందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్ జంక్షన్ వద్ద ఆధునీకరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పార్కు చుట్టు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడెక్కడో ఉన్న తెలుగువారు సంక్రాంతికి వారి స్వగ్రామాలకు చేరుకుని కుటుంబ సమేతంగా సంక్రాంతి వేడుకలను జరుపుకుంటారని అలాంటి సంక్రాంతి వేడుకలు నిర్వహిస్తున్న అందరినీ అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీపీ కర్రి లక్ష్మీవెంకట నాగదేవి, సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సీఆర్‌సీ అధ్యక్షుడు తాడి నాగమోహనరెడ్డి, సెక్రటరీ కర్రి అశోక్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

అంబాజీపేట: ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘ నూతన క్యాలెండర్‌ను అంబాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో డీసీఈబీ సెక్రటరీ బీర హనుమంతరావు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు మోకా ప్రకాష్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యచరణ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు నందిక వెంకటేశ్వరరావు, కార్యదర్శి పెట్టా వెంకట్రావు, ఉపాధ్యక్షులు నెల్లి మధుబాబు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అలరించిన బొమ్మల కొలువు



పుల్లేటికుర్రులో బొమ్మల కొలువు

అంబాజీపేట: పుల్లేటికుర్రు కర్ణభక్త సంక్షేమ సంఘ భవనంలో బెహరా సూర్యకుమారి, వడ్డాది బిందుమాధవి, చెల్లూరి శ్రీరంగ పద్మావతి, వెన్నకోటరాజుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు పలువురిని అలరించింది. పండగ మూడు రోజుల పాటు బొమ్మల కొలువు ఉంటుందన్నారు. ఈ బొమ్మల కొలువులో 50 ఏళ్ల కాలం నాటి బొమ్మలను ఇందులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చెల్లూరి లలిత, మంచిరాజు శ్రీభానుశేషు, కందుకూరి వల్లి, వడ్డాది ప్రభావతి, మంత్రిప్రగడ శేషారత్నం, అయ్యగారి రాజారాణీలు పాల్గొన్నారు.

22న మెగా వైద్య శిబిరం

మామిడికుదురు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం శ్రీసత్యసాయి మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగే ఈ శిబిరంలో 14 విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేయనున్నారు. అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్స కూడా నిర్వహిస్తారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

అంబాజీపేట: పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో అయ్యగారి వాసు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఇరుసుమండ దీవెన హాస్పటల్ డాక్టర్ అంబటి విజయరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలరాజు మాట్లాడుతూ లీగ్ కం నాకౌట్ పద్ధతిలో టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో విజేతలకు నగదుతో పాటు షీల్డ్‌లను బహూకరించనున్నామన్నారు. అంతకు ముందు వాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీర రవి, గోకవరపు బాబు, అయ్యగారి కృష్ణసుందర్, గుబ్బల నారాయణ రావు, బీర రాజారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకారం



విశ్రాంతి భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆత్రేయపురం: గ్రామాభివృద్ధికి ప్రముఖులు సహకారం అందిస్తున్నారు. మండల కేంద్రం ఆత్రేయపురం కాలువ రేవు వద్ద విశ్రాంతి భవనాన్ని పాతపాటి బ్రదర్స్ సర్రాజు, రామాంజనేయ రాజు, రమణరాజు సహకారంతో నిర్మించారు. పుష్కరఘాట్‌ను ప్రవాసాంధ్రుడు డాక్టరు వేగేశ్న చారిటబుల్ ట్రస్టు అధినేత వేగేశ్న రామకృష్ణం రాజు (గోపిలీల) సొంత నిధులతో నిర్మించారు. వాటిని శనివారం ఆ కుటుంబ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారాలు ఎల్లప్పుడూ సహకరిస్తామన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

రావులపాలెం: గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి సందర్భంగా రావులపాలెం పంచాయతీ వద్ద సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పారిశుధ్యం కార్మికులకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేతుల మీదుగా నూతన దుస్తులు పంపిణీ చేశారు.

తీర్థ మహోత్సలకు సర్వం సిద్ధం

మలికిపురం: సంక్రాంతి నేపథ్యంలో పలు గ్రామాల్లో ఆదివారం తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. శివకోడుతో పాటు మోరి పుంతలో ముసలమ్మ, అప్పనరాముని లంక ముత్యాలమ్మ, మరిడమ్మ కనకదుర్గమ్మ అమ్మవార్లు, శంకరగుప్తం, చింతలమోరి, కేశనపల్లి, పడమటిపాలెం, కరవాక తదితర గ్రామాల్లో అమ్మవార్ల తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరిగాయి. కేశనపల్లి తూర్పుపాలెం, పడమటిపాలెం గ్రామాల్లో ప్రభల ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు జరిగాయి. ఈ గ్రామాల్లో నీలపల్లమ్మ తీర్థంగా జరగనుంది. పలు ప్రాంతాల నుంచి ప్రభల ఊరేగింపునకు భారీగా ఏర్పాట్లు జరిగాయి.

గ్రామాల్లో సంప్రదాయ కోడి పందేలు

రావులపాలెం: సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కోడి పందేల బరులను శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించారు. పార్కు వద్ద సీఆర్‌సీ సంప్రదాయ కోడి పందేలతోపాటు, వెదిరేశ్వరం రోడ్డు, సీఆర్‌సీ రోడ్డు, హైవే పక్కన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి బరులను ఎమ్మెల్యే సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోడి పుంజులతో పందాలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తరతరాలుగా నిర్వహిస్తున్న సంప్రదాయ పోటీలను కచ్చితంగా నిర్వహించి తీరుతామని ఎక్కడో జరిగిన ఘటనలు దృష్టిలో ఉంచుకుని సంప్రదాయంగా వస్తున్న పోటీలకు అడ్డంకులు సృష్టించవద్దని పోలీసులను కోరారు. పోలీసులు కూడా ప్రజల భద్రత, శాంతి భద్రతలను నిర్వహణ దృష్ట్యా పలు సూచనలు చేస్తారని కోడి పందేల నిర్వహకులు కూడా పోలీసువారికి సహకరించాలన్నారు. అనుచిత సంఘటనలు జరగకుండా కోడి పందేలను సజావుగా నిర్వహించాలని సూచించారు.

సఖినేటిపల్లి: మండలంలో శనివారం భోగి పర్వదినాన గ్రామ గ్రామాన కోడిపందేలు జోరుగా సాగాయి. అంతర్వేది, సఖినేటిపల్లి, రామేశ్వరం, వీవీమెరక, గుడిమూల తదితర గ్రామాల్లో పందేలరాయుళ్లు జోరుగా పందేలు నిర్వహించారు. బరిలు వద్ద సందడి నెలకొంది.

పి.గన్నవరం: మండలంలో పోతవరం, పి.గన్నవరం శివారు డీఎస్ పాలెం, ఊడిమూడి, జి.పెదపూడి గ్రామాల్లో కోడి పందేల బరులు ఏర్పాటు చేసారు. అయితే గుండాటలను పోలీసులు అనుమతించలేదు. దీంతో కోడి పందేల బరుల వద్ద రద్దీ తగ్గింది.



రావులపాలెంలో కోడి పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

వైభవంగా గోదాదేవి కల్యాణం

ఆలమూరు: మండలంలోని గుమ్మిలేరులో గోదాదేవి కల్యాణం శనివారం వైభవంగా జరిగింది. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఈకల్యాణ మహోత్సవంలో గ్రామానికి చెందిన రెడ్డి చిట్టి వీర్రాజు, సత్యవేణి, రెడ్డి శ్రీనివాసు వెంకటలక్ష్మి దంపతులు పాల్గొని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య గోదాదేవి కల్యాణం చేశారు. అధిక సంఖ్య భక్తులు తరలివచ్చి తిలకించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు.



గుమ్మిలేరులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు

అంబాజీపేట: అంబాజీపేట పెద్దవీధిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన గోదాదేవి రంగనాథుల కల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాస వ్రతానంతరం జగత్కళ్యాణానికి గోదాదేవి రంగనాథులకు కల్యాణం నిర్వహిస్తున్నట్టు ఆలయ అర్చకులు ఖండవల్లి బదరి నారాయణాచార్యులు తెలిపారు. పి.గోపాలచార్యుల బ్రహ్మత్వంలో నారాయణచార్యుల ఆధ్వర్యంలో స్వామికి పత్ర్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

పి.గన్నవరం: రాజులపాలెంలో పట్టాభి రామాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఇందుకూరి నర్సింహరాజు దంపతుల ఆధ్వర్యంలో గోదా రంగనాయక స్వామి కల్యాణం ఘనంగా జరిగింది.





సుబ్బారెడ్డిపై ఆరోపణలు అర్థరహితం

టీటీడీ వేద ప్రచార పరిషత్ సభ్యుడు పీకే రావు



అంబాజీపేట: తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి హిందూ ధర్మ శాస్త్రాలు తెలియవని మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆరోపించడంపై టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కో ఆప్టెడ్ సభ్యులు పి.కె.రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ సుబ్బారెడ్డికి హిందూ ధర్మమన్నా, ధర్మశాస్త్రాలన్నా అపార నమ్మకంతో పాటు ఎంతో విశ్వాసం ఉందన్నారు. ఆయన స్వగృహంలో ప్రతి రోజు సుబ్బారెడ్డి దంపతులు గోపూజ నిర్వహిస్తారని వివరించారు. ఆయన నేతృత్వంలో గత నాలుగేళ్లుగా దేశ, విదేశాల్లో సైతం టీటీడీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని, దేశవ్యాప్తంగా గుడికో గోమాత కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో 500కు పైగా ఆలయాలు నిర్మించినట్టు రావు తెలిపారు. మరో 110కి పైగా ఆలయాల నిర్మాణ దశలో ఉన్నాయని, ఇంకా సుమారు వెయ్యి ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రపంచ శాంతి, ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో పూజలు చేశారని తెలిపారు . శ్రీవారి కళ్యాణోత్సవాలు , యజ్ఞ, యాగాల్లో స్వయంగా సుబ్బారెడి దంపతులు పాల్గొంటున్నారని అంతేకాకుండా , సొంత నిధులతో అనేక యజ్ఞ యాగాదులు నిర్వహిస్తున్నామని పి.కె.రావు పేర్కొన్నారు. ఇప్పటికైనా మాజీ చైర్మన్ సుధాకర్ యాదవ్, అసత్య ఆరోపణలు చేయడం తగదని రావు హితవు పలికారు.

కళాశాల అభివృద్ధిలో భాగస్వాములవుతాం

- వీకేవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు
- 1979 నుంచి 2022 సంవత్సరం వరకూ విద్యార్థుల కలయిక



కొత్తపేట డిగ్రీ కళాశాలలో అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

కొత్తపేట: స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడిన 1979 నుంచి 2022 వరకూ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆ చదువులమ్మ చెట్టు నీడలో కలుసుకున్నారు. ఉపాధి, ఉద్యోగ, వ్యాపారాల రీత్యా దేశ, విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వచ్చారు. ఈ నేపథ్యంలో వారు చదువుకున్న ఈ కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కాంక్షిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ రాజు పూర్వ విద్యార్థుల సమావేశానికి పిలుపునిచ్చారు. శనివారం కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.అరుణ్‌కుమార్ అధ్యక్షతన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన అసోసియేషన్ ద్వారా ప్రణాళిక రూపొందించాలని తీర్మానించారు. దానిలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అయ్యగారి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా డీఎండీ ప్రసాద్, ఆర్థిక కార్యదర్శిగా తణికెళ్ల శాస్త్రి, ఉపాధ్యక్షుడిగా ఎం.రమణ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సిద్ధమవుతున్న సంక్రాంతి ప్రభలు

అంబాజీపేట: సంక్రాంతి పండగలో ప్రధానమైనది ప్రభల ఉత్సవం కనుమ రోజున మొసలపల్లి శివారు జగ్గన్నతోటలో నిర్వహించే ప్రభల ఉత్సవం కోనసీమకే తలమానికం. 11 గ్రామాల నుంచి తరలి వచ్చే ఈశ్వర రూపాల రుద్ర ప్రభలతో పాటు పిల్ల ప్రభలు తీర్థంలో పాల్గొంటాయి. ఈ నెల 16వ తేదీన జగన్నతోటలో జరిగి ప్రభల తీర్థానికి ఆయా గ్రామాల్లో యువకులు ప్రభలను సిద్ధం చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.

తీర్థంలో కొలువుతీరే ప్రభలు

వ్యాఘ్రేశ్వరం వ్యాఘ్రేశ్వరస్వామి, కె.పెదపూడి మేనకేశ్వరస్వామి, గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి, గంగలకుర్రు చెన్నమల్లేశ్వరస్వామి, వక్కలంక కాశీవిశ్వేశ్వరస్వామి, నేదునూరు చెన్నమల్లేశ్వర స్వామి, ముక్కామల రాఘేవేశ్వరస్వామి, మొసలపల్లి మధుమానంత భోగేశ్వర స్వామి, పాలగుమ్మి చెన్నమల్లేశ్వర స్వామి, పుల్లేటికుర్రు అభినవ వ్యాఘ్రేశ్వరస్వామి ఇక్కడికి వస్తాయి. వ్యాఘ్రేశ్వరం నుంచి తరలివచ్చే వ్యాఘ్రేశ్వరస్వామి ఈ తీర్థానికి అధ్యక్షత వహిస్తారు. అలాగే కౌశిక అవతలి వైపునున్న గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం ప్రభలు కౌశికలో దిగి తీర్థంలో ప్రవేశించడం చూపరులను గగుర్పాటుకు గురిచేస్తుంది.

తొండవరంలో జరిగే ప్రభల తీర్థంలో కొలువుతీరే వాకలగరువు, తొండవరం ప్రభలు జిల్లాలో అన్ని ప్రభల కంటే ఎత్తులో నిర్మించడం ప్రత్యేకత. సుమారు 52 అడుగులు ఎత్తులో ఉండే ఈ ప్రభలు ఒకదానికంటే ఒకటి పోటీ పడుతుంటాయి. చిరతపూడి చిట్టిచెరువు గట్టు వద్ద చిరతపూడి వీరభద్రస్వామి, కుందాలపల్లి, పప్పులవారిపాలెం, మోడేకుర్రు, చిట్టిచెరువు గట్టు, అవిడి, చినపాలెంలకు చెందిన ప్రభలు కొలువుతీరుతాయి.

పూర్వ విద్యార్థుల కలయిక


రాజోలు: తాటిపాక ఉన్నత పాఠశాలకు చెందిన 2002–03 సంవత్సరం పదో దోతరగతి విద్యార్థులు రెండు శనివారం ఆ పాఠశాలలో కలుసుకున్నారు. ఆ నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సత్కరించారు. స్నేహితులందరిని ఒక చోటకు చేర్చేందుకు పిల్లి దేవకిరణ్, చిట్టూరి సాయిరామ్, కాంత్రేగుల శ్రీనివాసరావు, దుర్గ, దీప్వ, సత్యవతి, అక్కమాంబలు కమిటీగా ఏర్పడి కృషి చేశారు.

మలికిపురం: మలికిపురం ఎంవీఎన్ జేఎస్ అండ్ ఆర్వీఆర్ ప్రభుత్వం ఎయిడెడ్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం శనివారం కళాశాల ఆవరణలో ఘనంగా జరిగింది. వివిధ ఉద్యోగాలలో ఉన్న వారంతా వేడుకకు చేరుకుని నాటి అనుభవాలను నెమరు వేసుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ మంగెన వెంకట సత్యనారాయణ మూర్తి, కోశాధికారి జాన శంకరరావు, సభ్యులు రుద్రరాజు పద్మ రాజు, ఆర్. సి.వి.రాజు, సహదేవ్, జేసురత్నం, శేష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కేశనపల్లి ఉన్నత పాఠశాలలో 1989–90 సంవత్సర పదో తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు నల్లి పేరయ్య, గంటా ప్రసాదరావును సన్మానించారు.



మలికిపురంలో కలిసిన పూర్వ విద్యార్థులు

మామిడికుదురు: మగటపల్లి శ్రీనామన రామానుజమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2010–2011వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల శనివారం ఆ పాఠశాల ప్రాంగణంలో కలుసుకొని సందడి చేశారు. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న రోజులు, ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు.



తాటిపాక ఉన్నత పాఠశాలలో కలుసుకున్న స్నేహితులు

వైభవంగా అయ్యప్పస్వామి జ్యోతి దర్శనం

కొత్తపేట: వాడపాలెం గ్రామంలోని అయ్యప్పస్వామి వారి జ్యోతి దర్శనం కార్యక్రమం శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. గ్రామంలో జ్ఞానసరస్వతీ అయ్యప్పస్వామి ఆలయం నిర్మాణం జరిగిన నాటి నుంచీ జనవరి 14న అయ్యప్పస్వామికి ప్రత్యేక కార్యక్రమాలు, జ్యోతి దర్శనం ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం స్థానిక భక్తుడు కోలా పళ్లంరాజు స్వగృహం నుంచి స్వామి ఆభరణాలు తీసుకువచ్చి గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆలయానికి తీసుకువెళ్లి స్వామివారికి అలంకరించారు. రాత్రి జ్యోతి దర్శనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.



స్వామివారి ఆభరణాలు ఊరేగిస్తున్న భక్తులు

ఆలమూరు: ఆలమూరులో అయ్యప్పస్వామి ఆలయం వద్ద మకరజ్యోతి దర్శనం, తెప్పోత్సవం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన ఈ ఉత్సవాల్లో కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వేడుకలను ప్రారంభించారు. స్థానిక నాగుల చెరువులో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి వారి తెప్పోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మకర జ్యోతి దర్శనాన్ని తిలకించారు.

ఘనంగా తెప్పోత్సవం

స్థానిక మకరజ్యోతి దర్శనాన్ని పురస్కరించుకుని నాగులచెరువులో ఏర్పాటు చేసిన తెప్పోత్సవంలో ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాసు, రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు తదితరులు తెప్పోత్సవంలో పాల్గొన్నారు. తెప్పోత్సవంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ నేలపూడి లావణ్య, వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవానీ, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

Gr. & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

OA No.989/2022

Between :

Union Bank of India, J P Road Branch, Bhimavaram, West Godavari District ... APPLICANT

And

1) M/s.Novelty Reddy and Reddy Motors Pvt Ltd, Plot No.265/1, Road No.10, Jubilee Hills, Hyderabad-500033.
2) Mr. Goluguri Ramakrishna Reddy, S/o. Satyanarayana Reddy, House No.26-8-28, 2nd Floor, Shirdi Sai Apartments, Balusumudi Road, Bhimavaram-534 202.
3) Mrs. Goluguri Radha, W/o. Ramakrishna Reddy, House No.26-8-28, 2nd Floor, Shirdi Sai Apartments, Balusumudi Road, Bhimavaram-534202.
4) Mr. Goluguri Venkata Reddy, S/o. Satyanarayana Reddy, House No.HIG-103-A1, Housing Board Colony, Bhimavaram-534 203.
5) Mrs. Goluguri Veera Venkata Naga Satya Prabha, W/o. Sri Rama Reddy, House No.26-8-28, Shirdi Sai Apartments, Balusumudi Road, Bhimavaram-534202.
6) Mr. Goluguri Sri Rama Reddy, S/o. Satyanarayana Reddy, Shirdi Sai Apartments, Balusumudi Road, House No.26-8-28, Bhimavaram-534202.
7) Mrs. Goluguri Lakshmi Parvathi, W/o. Venkata Reddy, House No.HIG-103-A1, Housing Board Colony, Bhimavaram-534203.
8) Mrs. Satti Vara Lakshmi, W/o. Veer Reddy, D.No.6-222, Bangaruappamma, Ravulapalem, East Godavari District, AP-533238.
9) Mr. Karri Naga Durga Prasada Reddy, S/o. Pedda Venkata Reddy, MIG-2, APHB Colony, Bhimavaram-534202.
10) Mr. Kovvuri Manikyala Reddy, S/o. Muni Reddy, BC Colony, DNR College Road, Bhimavaram, West Godavari, AP.
11) Mrs. Goluguri Veera Prabha Venkata Naga Satya Prabha, W/o. Sri Rama Reddy, House No.26-8-28, Shirdi Sai Apartments, Balusumudi Road, Bhimavaram-534202.
12) Mr. Goluguri Sri Rama Reddy, S/o. Satyanarayana Reddy, Shirdi Sai Apartments, Balusumudi Road, House No.26-8-28, Bhimavaram-534202.
13) Mrs. Goluguri Lakshmi Parvathi, W/o. Venkata Reddy, House No.HIG-103-A1, Housing Board Colony, Bhimavaram-534203.
14) Mr. Dwarampudi Buthi Reddy, S/o. Appa Reddy, D.No.3-91/1, Sattivari Street, Komarajulenka, Ravulapalem Mandal, East Godavari Dist, AP-533238.
15) Mr. goluguri Bhaskar Reddy, S/o. Suri Reddy, D.No.1-117, Mulanka Village, Chinaputlapudi Street, Kalidindi Mandal, Krishna Dist. AP.
16) Mr. Kovvuri Naga Bhaskar Reddy, S/o. Bappi Reddy, D.No.1-153, Velagaleru, Penumantra Mandal, West Godavari District, AP.
17) Mr. Satti Gangi Reddy, S/o. Venkat Reddy, D.No.3-96, Komarajulenka, Sattivari Street, Ravulapalem Mandal, East Godavari District-533238.
18) Mrs. Bollampalli Vani, W/o. B. Srinivasa Rao, D.No.13-53, Vivekananda Convent, Kalidindi Village, Kalidindi Mandal, Krishna District, AP.
19) Mrs. Bollampalli Venkata Narasamma, W/o. Rama Krishna, D.No.6-59, Kalidindi Village, Kalidindi Mandal, Krishna District, AP.
20) Mr. Bollampali Bhogeswara Rao, S/o. Rama Krishnam, D.No.6-59, Kalidindi Village, Kalidindi Mandal, Krishna District, AP.
21) Mr. Goluguri Ramakrishna Reddy, S/o. Satyanarayana Reddy, House No.26-8-28, 2nd Floor, Shirdi Sai Apartments, Balusumudi Road, Bhimavaram-534202.
22) Mr. Goluguri Venkata Reddy, S/o. Satyanarayana Reddy, House No.HIG-103-A1, Housing Board Colony, Bhimavaram-534203.
23) Mrs. Goluguri Radha, W/o. Ramakrishna Reddy, House No.26-8-28, 2nd Floor, Shirdi Sai Apartments, Balusumudi Road, Bhimavaram-534202.

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS D 1 & D 23 WAY OF PAPER PUBLICATION

Whereas, the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m or at such time immediately thereafter according to the convenience of Tribunal on **02.02.2023** to answer the claim.

If you intend to file any documents, you may file the same with a list along with the written statement.

You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/ Advocate duly instructed.

Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of this Tribunal on this the 09th day of January, 2023

Signature of the Officer
Authorized to Issue summons